# PM's departure statement ahead of his visit to Bangladesh

March 25, 2021

# బంగ్లాదేశ్‌కు తన పర్యటన ముందు ప్రధాని ప్రయాణ నిష్క్రమణ ప్రకటన

మార్చి 25, 2021

గౌరవనీయ ప్రధాన మంత్రి షేక్ హసీనా ఆహ్వానం మేరకు, 2021 మార్చి 26-27 తేదీల్లో నేను బంగ్లాదేశ్‌ను సందర్శించనున్నాను.

కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి తర్వాత నా తొలి విదేశీ పర్యటన మన స్నేహపూర్వక పొరుగు దేశానికి కానుండటం నాకు చాలా ఆనందంగా ఉంది. బంగ్లాదేశ్‌తో భారత్‌కు విస్తృతమైన సాంస్కృతిక, భాషాపరమైన మరియు ప్రజా సంబంధాలు నెలకొన్నాయి.

రేపు జరగనున్న జాతీయ దినోత్సవం వేడుకల్లో పాల్గొనేందుకు నేను ఎదురుచూస్తున్నాను, అలాగే బంగ్లాదేశ్ జాతి పిత, బంగబంధు షేక్ ముజీబుర్ రహ్మాన్ శతజయంతి స్మారక చిహ్నంగా కూడా ఈ వేడుకలను జరుపుకుంటున్నారు. గడిచిన శతాబ్దంలో అత్యున్నత నాయకుల్లో ఒకరిగా బంగబంధు నిలుస్తారు, ఆయన జీవితం మరియు ఆదర్శాలు ఇప్పటికీ కోట్లాదిమందికి ప్రేరణగా నిలుస్తూనే ఉన్నాయి. ఆయన జ్ఞాపకార్థం నా నివాళులు అర్పించడానికి తుంగిపారాలోని బంగబంధు సమాధిని సందర్శించడానికి ఎదురుచూస్తున్నాను.

పౌరాణిక ఆచారంలోని 51 శక్తిపీఠాల్లో ఒకటైన పురాతన జశోరేశ్వరి కాళీ దేవాలయంలో కాళీ మాతకు ప్రార్థనలు చేయడానికి కూడా నేను ఎదుచూస్తున్నాను.

మరీ ముఖ్యంగా శ్రీ శ్రీ హరిచంద్ర ఠాకూర్ జీ తన ధర్మ సందేశాన్ని వ్యాప్తి చేసిన ఒరాకండిలోని మతువా సమాజం యొక్క ప్రతినిధులతో మాట్లడటానికి కూడా నేను ఎదురుచూస్తున్నాను.

గతేడాది డిసెంబర్‌లో జరిగిన అత్యంత ఫలవంతమైన వర్చువల్ సమావేశం తర్వాత, మళ్లీ ఇప్పుడు ప్రధాన మంత్రి షేక్ హసీనాతో విస్తృత స్థాయిలో నేను చర్చలు జరపనున్నాను. గౌరవనీయ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్‌తో

సమావేశం అయ్యేందుకు అలాగే ఇతర బంగ్లాదేశ్ ప్రముఖులతో మాట్లాడేందుకు కూడా నేను ఎదురుచూస్తున్నాను.

నా పర్యటన ప్రధాన మంత్రి షేక్ హసీనా దార్శనిక నాయకత్వంలో బంగ్లదేశ్ సాధించిన గొప్ప ఆర్థిక మరియు అభివృద్ధి పురోగతుల పట్ల ప్రశంసలు తెలియజేయడానికి మాత్రమే కాకుండా, ఈ విజయాలకు భారత్ నిరంతరం మద్దతును అందించడానికి కూడా ఒక సందర్భంగా నిలుస్తుంది. కోవిడ్-19కు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ చేస్తున్న పోరాటానికి భారత్ యొక్క మద్దతు అలాగే సంఘీభావాన్ని కూడా నేను తెలియజేయనున్నాను.

**న్యూఢిల్లీ**
**మార్చి 25, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.